www.vishalabharati.com
epaper:vishalabharati.com
శనివారం, హైదరాబాద్
04 నవంబర్ 2023




కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ నామినేషన్ 3

విశాల భారతి
GREATER HYDERABAD
తెలుగు దినపత్రిక



'కాంగ్రెస్‌ను గెలిపిస్తాం'

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని కమ్మగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందాల జయేందర్‌రెడ్డి అన్నారు. 3



సనత్ నగర్ లో బీఆర్ఎస్ లోకి యువత

యువత చేరికతో BRS పార్టీ మరింత బలోపేతం అవుతుందని సనత్ నగర్ MLA అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. 3



బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు గీతా రెడ్డి

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రీతి రెడ్డి
- నన్ను కనక పోయినా మల్లారెడ్డి నా తండ్రి.
- మామా కోసం ప్రచారం తప్ప..

3



# కదం తొక్కిన పీర్జాదిగూడ నిరుద్యోగ యువత

- కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ.
- మల్లారెడ్డి పై వ్యతిరేకతకు నిదర్శనం
- తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం
- పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్తదితరులు పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు మేడిపల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 1000 మంది యువకులతో మేడిపల్లి శివాలయం నుండి నూతన పార్టీ కార్యాలయం వరకు బాణసంచి పేల్చితో కాంగ్రెస్ పార్టీ జెండాలతో భారీ "బైక్ ర్యాలీ" నిర్వహించారు.ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఒక్క మెసేజ్ తో పీర్జాదిగూడ యువత భారీగా బైక్ ర్యాలీలో పాల్గొని తోటకూర వజ్రేష్‌యాదవ్ కు మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటారని,మంత్రి మల్లారెడ్డి పై యువత ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఈరోజు

..మిగతా | 2 | లో



# ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- బీఆర్ఎస్ విజయానికి సైనికుల్లా కృషి చేయాలి

ముస్లిం మైనార్టీల జీవితాల్లో నవశకానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లో ఏర్పాటు

..మిగతా | 2 | లో




# బోయిన్పల్లి మార్కెట్లో గుమ్మడికాయల దొంగలు?

- పాలకమండలిలో ఓ వర్గం బెదిరింపులు,వసూళ్ళు
- పండగలొస్తోవీరి జేబులు నిండుతాయి

**కింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నియంతృత్వమా ? అరాచకమా ? ఏ రాజ్యం ఏలుతుంది.గత పది ఏళ్ల నుంచి బోయిన్పల్లి మార్కెట్లో కమిటీలో ఏకపక్ష చత్రాధిపత్యం తో బేజారవుతున్న కమిషన్ ఏజెంట్లు. కొన్నేళ్ల క్రితం మార్కెట్లో అవినీతి రాజ్యమేలిన విషయం

..మిగతా | 2 | లో

vishalabharathi
Telugu Daily
విశాల భారతి
తెలుగు దినపత్రిక









# కదం తొక్కిన పీర్జాదిగూడ నిరుద్యోగ యువత

- **కాంగ్రెస్ పార్టీ కి మద్దతుగా భారీ బైక్ ర్యాలీ.**
- **మల్లారెడ్డి పై వ్యతిరేకతకు నిదర్శనం**
- **తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపిస్తాం**
- **పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి**

**మేడిపల్లి,విశాలభారతి:** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షుడు మేడ్చల్ అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ జిల్లా బి బ్లాక్ అధ్యక్షుడు మహేష్ గౌడ్తదితరులు పాల్గొని పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అంతకుముందు మేడిపల్లిలోని శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి సుమారు 1000 మంది యువకులతో మేడిపల్లి శివాలయం నుండి నూతన పార్టీ కార్యాలయం వరకు బాణసంచి పేల్చితో కాంగ్రెస్ పార్టీ జెండాలతో భారీ "బైక్ ర్యాలీ" నిర్వహించారు .ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ ఒక్క మెసేజ్ తో పీర్జాదిగూడ యువత భారీగా బైక్ ర్యాలీలో పాల్గొని తోటకూర వజ్రేష్ యాదవ్ కు మద్దతుగా నిలబడి కాంగ్రెస్ పార్టీ సత్తా చాటారని ,మంత్రి మల్లారెడ్డి పై యువత ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఈరోజు జరిగిన బైక్ ర్యాలీ అందుకు నిదర్శనమని,రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువతను కేసిఆర్ విస్మరించాడని,పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ లోతట్టు ప్రాంతాల ప్రజలను రక్షించడానికి 110 కోట్ల రూపాయలతో ప్రారంభించిన ఎస్ ఎన్ డి పి పనులు పూర్తి చేయలేక, మరోవైపు ఉప్పల్ నారపల్లి ఎలివేటెడ్ కారిడార్ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా ఉండి నిత్యం రద్దీగా ఉండే వరంగల్ ప్రధాన రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది, ఏది ఏమైనా ప్రజలు బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రంలో,కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీతో అధికారంలోకి రాబోతుందని, అంతే కాకుండా రాష్ట్ర ప్రజలందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్న మేడ్చల్ నియోజకవర్గంలో తోటకూర వజ్రేష్ యాదవ్ భారీ మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తాడని అందుకు ప్రజల ఆశీర్వాదం ఎప్పుడూ ఉంటుందని తుంగతుర్తి రవి అన్నారు. ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్ రెడ్డి, టీ.ఎస్, ఓ.బీ.సీ సెల్ కోఆర్డినేటర్ లోడే పవన్ గౌడ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మోహన్, మేడ్చల్ లీగల్ సెల్ చైర్మన్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,ఉపాధ్యక్షుడు ఎండి మాజార్,రామ్ రెడ్డి,యాచారం నాగేష్,వర్కింగ్ ప్రెసిడెంట్స్ ముదిగొండ రమేష్,రంజిత్ రెడ్డి, అధికార ప్రతినిధి కవిడ కుమార్, సింగం లక్ష్మణ్, కోశాధికారి వేణుగోపాల్ రెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీకాంత్, మేడిపల్లి మండల ఓ.బీ.సీ సెల్ చైర్మన్ ఎర్ర ఐలేష్ యాదవ్, సీనియర్ నాయకులు, జంగా చారి, పాలడుగు సురేందర్ రెడ్డి, కేశవనాథం గౌడ్ , బండిరాళ్ల భాస్కర్, ననబోలు రాజశేఖర్ రెడ్డి,వంగురు పరమేష్ ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొడిగె ఉదయ్ రాజ్ గౌడ్,మహిళా అధ్యక్షురాలు శ్రీలత భద్ర నాయక్, పీర్జధిగుడ ఓ.బీ.సీ సెల్ అధ్యక్షులు రంగన్న గౌడ్, పీర్జధిగుడ ఎస్టీ సెల్ అధ్యక్షులు సైదా నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు పంగరాజు, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి మురళి గౌడ్, ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి సుమన్ నాయక్, ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ఏసు రాజు,పాలడుగు విజయేందర్ రెడ్డి,బర్రె నాగరాజు,ఉప్పరి ఉదయ్,అమీర్ ఖాన్, నందితగౌడ్,శారదగౌడ్,ప్రబంజన్,నాగరాజ్ యాదవ్, శరత్ గౌడ్,సుధీర్ పాల్గొన్నారు.





# ముస్లింల సంక్షేమానికి పెద్దపీట

- **ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**
- **బీఆర్ఎస్ విజయానికి సైనికుల్లా కృషి చేయాలి**




**పటాన్ చెరువిశాలభారతి :** ముస్లిం మైనార్టీల జీవితాల్లో నవశకానికి నాంది పలికిన మహోన్నత నాయకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ లో ఏర్పాటు చేసిన ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమ్మేళనానికి ఎమ్మెల్యే జిఎంఆర్, శాసనమండలి మాజీ చైర్మన్ భూపాల్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలోనే మొట్టమొదటి సారిగా మైనార్టీల సంక్షేమ కోసం మైనార్టీ బంధు పథకాన్ని ప్రవేశపెట్టి ఎలాంటి షరతులు లేకుండా లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. దీంతో పాటు రాష్ట్రవ్యాప్తంగా 200కు పైగా మైనార్టీ గురుకులాలు ప్రారంభించి, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇస్నాపూర్ మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మెరాజ్ ఖాన్, అబీద్, హౌస్, మైనార్టీ మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్పల్లి మార్కెట్లో గుమ్మడికాయల దొంగలు?




- **పాలకమండలిలో ఓ వర్గం బెదిరింపులు,వసూళ్ళు**
- **పండగలొస్తోవీరి జేబులు నిండుతాయి**



**సికింద్రాబాద్ కంటోన్మెంట్, విశాలభారతి:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్లో నియంతృత్వమా ? అరాచకమా ? ఏ రాజ్యం ఏలుతుంది.గత పది ఏళ్ల నుంచి బోయిన్పల్లి మార్కెట్లో కమిటీలో ఏకపక్ష చత్రాధిపత్యం తో బేజారవుతున్న కమిషన్ ఏజెంట్లు. కొన్నేళ్ల క్రితం మార్కెట్లో అవినీతి రాజ్యమేలిన విషయం విధితమే. ఇప్పుడిప్పుడే ఓ దారికి వస్తున్న సమయంలోమళ్ళీ తన అవినీతి పురి విప్పుతున్న పాలకమండలి, మార్కెట్లో అక్రమాలన్ని సక్రమంగా చేయడానికి సికింద్రాబాద్ బోయిన్పల్లి మార్కెట్లో నూతనంగా కొలువుతీరిన సికింద్రాబాద్ వెజిటేబుల్ కమిషన్ ఏజెంట్స్ అసోసియేషన్స్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఆధ్వర్యంలో మంచి చేస్తున్న సమయంలో పాలకమండలి అత్యుత్సాహంగా పలువురిని ఇబ్బందికి గురి చేస్తున్నారు. బోయిన్పల్లి మార్కెట్లో పాలకమండలిలో రెండు వర్గాలుగా ఏర్పడిన కమిటీ ఓ వర్గం సాక్షాత్తు కమిషన్ ఏజెంట్ కు ఫోన్ చేసి బెదిరింపులకు పాల్పడడం ఆశ్చర్యానికి గురి చేస్తుంది. జంట నగరాల్లో దసరా దీపావళి ఘనంగా నిర్వహించే పర్వదినోత్సవాల కోసం ఆయుధ పూజ,ఇంటి నివారణ దోషాల కోసం వాడే గుమ్మడికాయలు ప్రత్యేకంగా కొనుగోలు చేస్తారు. దీపావళి పర్వదినం నాడు వ్యాపార సముదాయాలు నిర్వహించే వ్యాపారస్థులు ముఖ్యంగా గుమ్మడికాయ, బూడిది గుమ్మడికాయలను కొనుగోలు చేస్తారు. ఇలా ప్రతి ఏటా బోయిన్పల్లి మార్కెట్ కి ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుండి కోటి రూపాయల సరుకు యార్డుకు చేరుతుంది.తద్వారా చేస్తున్న వ్యాపారాన్ని అడ్డుకుంటున్న ఓ వర్గం గడిచిన పక్షం రోజుల క్రితం పాలకమండలి నుంచి యార్డులో ఉన్న ఓ కమిషన్ ఏజెంట్ కి పార్కింగ్ స్థలంలో ఎలా వ్యాపారం చేస్తావంటూ, అసలు నీ విషయమేంటి నీ తక్ పట్టి తీసుకొనిరా కార్యాలయానికి అంటూ హుకుం జారీ చేసింది ఎవరు? తాజాగా గడిచిన మూడు రోజుల క్రితం సదరు కమిషన్ ఏజెంట్ ( సీఎచ్ హన్మంతర రావు) నుంచి అక్షరాల 50 వేల రూపాయలు వసూలు చేసింది ఎవరు? మార్కెట్ యార్డులో దాదాపు పది మంది గుమ్మడి కాయల వ్యాపారం నిర్వహిస్తారు.ఆంధ్ర తెలంగాణ కర్ణాటక ప్రాంతాల నుండి దిగుమతయే గుమ్మడికాయలు బోయినపల్లి మార్కెట్లో ఏడాదికి ఒక్కసారి విక్రయించే ఈ సరుకుకు ఆ రెండు పండగల రోజే డిమాండ్ ఉంటుంది,కానీ తర్వాత అడిగే నాధుడే ఉండదని మార్కెట్ వర్గాలు అభిప్రాయం వ్యక్తం చేశారు. భారీ వాహనాల్లో భారీగా వచ్చే గుమ్మడికాయల సరుకు దుకాణాల ముందు పెట్టుకోవడానికి వీలు లేకుండా ఉందని మార్కెట్ ప్రధాన రహదారి స్థలాల్లో ఎక్కడ వీలైతే అక్కడ అమ్మకాలు చేస్తున్నట్లు కమిషన్ ఏజెంట్లు వెల్లడించారు. ఇదే అదునుగా పాలకమండలిలోని ఓవర్గం రోడ్ల పైన పార్కింగ్లో అమ్మకాలు నిషేధం అని తెలియదా అంటూ నిలదీస్తూ అందిన కాడికి వెనకేసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం. రాబోయే దీపావళిని దృష్టిలో పెట్టుకుని సరుకును కొనుగోలు చేయాల్సిన వ్యాపారులు కొనుగోలు చేయాలా వద్దన్న సందిగ్ధంలో కమిషన్ ఏజెంట్లు ఉన్నారు.

**పాలకమండలి విధి విధానాలు:**

బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో అధికారులను పక్కనపెట్టి పాలకమండలి రెండు వర్గాలుగా చీలిపోయి ఓ వర్గం పెత్తనం ఎక్కువైందని, అది కాకుండా వ్యవసాయ చట్టాలకు తూట్లు పొడుస్తూ అవగాహన లేకుండా ఏజెంట్లను నిలదీస్తూ తమ దారిలో తెచ్చుకుంటున్నట్లు సమాచారం. వాస్తవానికి రైతు పండించిన పంట యార్డుకు చేరితే విక్రయించాల్సిన బాధ్యత కమిషన్ ఏజెంట్ పై ఉంటుంది.. ఒకవేళ కమిషన్ ఏజెంట్ కి యార్డులో సమస్యలు ఉత్పన్నమైతే అండగా ఉండాల్సిన పాలకమండలి,అధికారులు నోరు మెదపకపోవడం పలు అనుమానాలకు దారితీస్తుంది. మార్కెట్ చట్టం ప్రకారం యార్డులో ఉన్నత శ్రేణి అధికారి,చైర్మన్, సిబ్బంది కలిసి గ్రౌండ్లో పర్యటించాలి తప్పా, ఒకవేళ అవకతవకలు వారి దృష్టికి వస్తే చైర్మన్ అధికారులకు సూచనలు చేస్తూ తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేయాలి. పాలకమండలి సమావేశంలో పాల్గొనాల్సిన సభ్యులు మార్కెట్ యార్డులో పర్యటించడం ఏ చట్టంలో ఉందంటూ కమిషన్ ఏజెంట్లు ప్రశ్నిస్తున్నారు. కానీ "చైర్మన్,అధికారి"పాత్ర లేకుండా ఓవర్గం నరకం చూపించడం ఇది ఎంతవరకు సమంజసం. బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ కమిషన్ ఏజెంట్లు గుమ్మడికాయల వ్యాపారంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుపోవడమే కాకుండా ఫిర్యాదు చేస్తామని పేర్కొంటున్నారు,అవసరమైతే రైతులతో కలిసి డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ సంచాలకులను కలిసి యార్డులో జరుగుతున్న బాగోతం వివరిస్తామన్నారు



## కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్ గౌడ్ నామినేషన్

**కాంగ్రెస్ పార్టీ తరపున**
**మొదటి నామినేషన్**

**శేరిలింగంపల్లి,విశాలభారతి:** తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ శుక్రవారం నుంచి ప్రారంభం అయ్యాయి. కాంగ్రెస్ పార్టీ శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ నామినేషన్ దాఖలు చేశారు. నోటిఫికేషన్ వచ్చిన మొదటి రోజే జగదీశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ తరపున నామివేషన్ వేశారు. శుక్రవారం మధ్యాహ్నం సరిగ్గా 2 గంటల 50 నిమిషాలకు శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డికి నామినేషన్ పత్రాలు అందజశారు.ఈ మేరకు జగదీశ్వర్ గౌడ్ ఎలాంటి హంగూ,ఆర్భాటం, సందడి లేకుండా సాదా సీదాగా వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. ఆయన వెంట వారి సన్నిహితులు ఎంఎస్ రాజు, సి.విశ్వనాథ్ లు ఉన్నారు.







## సనత్ నగర్ లో బీఆర్ఎస్‌లోకి యువత

**పార్టీ బలోపేతానికి**
**చిహ్నమన్న మంత్రి తలసాని**

**హైదరాబాద్,విశాలభారతి:** యువత చేరికతో BRS పార్టీ మరింత బలోపేతం అవుతుందని సనత్ నగర్ MLA అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతున్నాయని తెలిపారు. సనత్ నగర్ నియోజకవర్గంను కూడా ఎంతో అభివృద్ధి చేశామని,ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. 2014 కు ముందు నల్లగుట్ట ప్రాంతంలో సరైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ లేదని, తాను వచ్చిన తర్వాతనే కోట్లాది రూపాయల వ్యయంతో డ్రైనేజీ, రోడ్ల అభివృద్ధి పనులను చేపట్టినట్లు వివరించారు. అదేవిధంగా త్రాగునీటి సమస్యను కూడా పరిష్కరించినట్లు చెప్పారు. బస్తీలు, కాలనీలు అనే తేడా లేకుండా అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలే తిరిగి BRS పార్టీని గెలిపిస్తాయని చెప్పారు.

మూడోసారి ముఖ్యమంత్రి గా శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారి నాయకత్వంలో అధికారంలోకి వస్తామని చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే 400 రూపాయలకు వంట గ్యాస్ సిలెండర్, రేషన్ ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయబడుతుందని చెప్పారు. అదేవిధంగా 15 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందించాబడుతుందని తెలిపారు. పేద, మధ్య తరగతి ప్రజల సొంత ఇంటికల ను సాకారం చేసేందుకే లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేపట్టి వాటిలో 70 వేల వరకు అర్హులకు పంపిణీ చేశామని చెప్పారు. మరో లక్ష డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాన్ని చేపడతామని ముఖ్యమంత్రి మేనిఫెస్టో లో ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. రాంగోపాల్ పేట డివిజన్ నల్లగుట్ట, చుట్టాల్ బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిశివయ్య, రాజేష్, సతీష్, మిట్టు, మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అద్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, విజయ్, సాయి, రాకేశ్, కిరణ్, దేవమ్మ, పద్మ, నిర్మల తదితరులు ఉన్నారు.



## 'కాంగ్రెస్‌ను గెలిపిస్తాం'

**తుర్కయంజాల్, విశాలభారతి:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి గెలుపే ధ్యేయంగా పనిచేస్తామని కమ్మగూడకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు కందాల జయేందర్‌రెడ్డి అన్నారు. తుర్కయంజాల్‌లో కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని జయేందర్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు కలిశారు. అనంతరం జయేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఈసారి ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉందని, నియోజకవర్గంలో ప్రతి ఓటరును కలిసి సర్కార్ వైఫల్యాలను వివరిస్తామన్నారు. తెలంగాణలో కేవలం కేసీఆర్ కుటుంబమే బాగుపడుందని, వారికే పదవులు దక్కాయని ఆరోపించారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ బలంగా ఉందని, రంగన్న అధిక మెజార్టీ వచ్చేలా శాయశక్తులా కృషి చేస్తామని జయేందర్‌రెడ్డి అన్నారు.

## సైనికుల్లా పనిచేద్దాం బిఆర్ఎస్ ను గెలిపిద్దాం

**కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్**



**షాద్ నగర్ ,విశాలభారతి:** రాబోయే ఈ 26 రోజులు సైనికుల్లా పనిచేసి బిఆర్ఎస్ ని తిరిగి అధికారంలోకి తీసుకువద్దామని కేశంపేట ఎంపీపీ రవీందర్ యాదవ్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండల కేంద్రానికి చెందిన యాదవ సంఘం నాయకులు దాదాపు 100 మంది ఎంపీపీ రవీందర్ యాదవ్ సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందాయని, అలాంటి పార్టీని తిరిగి గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి చేసిన అంజయ్యయాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ సజ్జల విశ్వనాథం,కొత్తపేట సింగిల్ విండో చైర్మన్ జి. జగదీశ్వర్ గౌడ్,సర్పంచ్ లు తలసాని వెంకట్ రెడ్డి,శ్రీశైలం గౌడ్,నాయకులు వడ్ల యాదయ్య, భూపాల్ రెడ్డి, నక్క గోపాల్, దశరథం, దేవుజా, మురళీమోహన్, హరికృష్ణ, అమరేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరు గ్యారంటీలను నమ్మి ఆగం కావద్దు

- మురళి యాదవ్
- బిఆర్ఎస్ పథకాలు అన్ని వర్గాలకు ఆదరణ
- కర్ణాటకలో కాంగ్రెస్ హామీలన్నీ ఆగమాగం



**కొందుర్గు, విశాలభారతి:** తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లోని ఆరు గ్యారంటీ హామీలను నమ్మి ఆగంకావద్దని ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తనయుడు మురళీ యాదవ్ అన్నారు. శుక్రవారం కొందుర్గు మండల పరిధిలోని విశ్వనాథ్ పూర్, చేర్కుపల్లి గ్రామాలలో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో బాగంగా ఆయన మాట్లాడుతూ... కెసిఆర్ పేద మధ్య అన్ని వర్గాలకు అందిస్తున్న సంక్షేమ పథకాల ని ఆదరిస్తూ మరొకసారి కారు గుర్తుకు ఓటు వేసి హ్యాట్రిక్ విజయం సాధించడంలో అందరూ సహకరించాలని కోరారు. పక్క రాష్టం అయిన కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ హామీలను నెరవేర్చడంలో విఫలమైందని ఇక్కడ కూడా ఆరు హామీలను నమ్మి మోసపోవద్దు ప్రస్తుతం కొనసాగుతున్న సంక్షేమ పథకాలన్ని అర్హులందరికీ అందుతున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీదర్ రెడ్డి,వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్,రామకృష్ణ,పోతురాజు గోపాల్ ,సర్పంచ్ లు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్న కాంగ్రెస్ మహిళా అద్యక్షురాలు గీత రెడ్డి

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ప్రీతి రెడ్డి
- నన్ను కనక పోయినా మల్లారెడ్డి నా తండ్రి.
- మామా కోసం ప్రచారం తప్ప..
- సొంత ప్రచారం నాకు అవసరం లేదు
- డాక్టర్ ప్రీతి రెడ్డి...




మేడిపల్లి,విశాలభారతి:మేడ్చల్ జిల్లా బోడుప్పల్ లో కాంగ్రెస్ కు పెద్ద్ షాక్ తగిలింది, బోడుప్పల్ కాంగ్రెస్ మహిళా అద్యక్షురాలు గీతా రెడ్డి కాంగ్రెస్ పార్టీని వీడి మల్లా రెడ్డి కోడలు ప్రీతి రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ప్రీతి రెడ్డి గీతా రెడ్డి తో పాటు పలువురు మహిళలకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. గీతా రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ లో మహిళలకు విలువ లేదని, మహిళల పట్ల నాయకులు అగౌరవంగా మాట్లాడుతున్నారని పార్టులోకి రమ్మని తనకు ఎవ్వరు చెప్పలేదని తను స్వతహగా మల్లా రెడ్డి చెసిన అభివృద్ది చూసి బిఆర్ఎస్ లో చెరానని అన్నారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ అద్యక్షులు మంద సంజీవ రెడ్డి, మిసాల కృష్ణ , కార్పోరేటర్లు, నాయకులు , తదితరులు పాల్గోన్నారు.

ప్రీతి రెడ్డి ఏమోషనల్ సీన్ తన గురించి పత్రికలలో వస్తున్న వార్తలకు స్పందించిన మల్లా రెడ్డి కోడలు ఏమోషనల్ గా ఫీల్ అయ్యారు. తన మామ తనకు అప్పగించిన బాధ్యతలు వల్లనే ఇక్కడ ప్రచారాలు చేస్తున్నానన్ని.. మల్లా రెడ్డి తనకు మామ కాదని తనను కనకపోయినా తన తండ్రి అని, తన మామ గెలుపుకోసం ప్రచారం చేస్తున్నానె, తప్ప తన స్వప్రయోజనం కోసం కాదని మల్లా రెడ్డి ఎ బాధ్యతలు ఇచ్చిన తుచా తప్పకుండ నిర్వహిస్థానని కండ్లలో నీరు తిరిగుతున్నా తన మామకోసమే అంటూ ప్రీతీ రెడ్డి భావోద్వెగానికి లోనయ్యారు. మల్లా రెడ్డి హ్యాట్రిక్ ఎమ్మెల్యె అవుతారని ఈ సదర్భంగా ఎర్పుటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె అన్నారు.

విశాల భారతి
తెలుగు దినపత్రిక
vishalabharathi
Telugu Daily
GENERAL NEWS
www.vishalabharati.com
epaper:vishalabharati.com
04
శనివారం
04 నవంబర్ 2023
హైదరాబాద్





# బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

**హైదర్ నగర్ యువనేత ప్రభాకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్,బిజెపి పార్టీలనాయకులు, కార్యకర్తలు బిఆర్ఎస్ లో చేరిక**

**శేరిలింగంపల్లి,విశాలభారతి :** శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశామని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని ఏఎస్ రాజునగర్ కి చెందిన కాంగ్రెస్, బీజేపీ పార్టీలకి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు,యువకులు హైదర్ నగర్ డివిజన్ నాయకులు ప్రభాకర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి కండువా కప్పి పార్టీ లోకి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆరేకాపూడి గాంధీ సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చేస్తామని, మంచి పనులు ఎన్నో చేశాం నిండు మనసుతో ఆశీర్వదించాలని తెలిపారు. పార్టీకి కార్యకర్తలే పట్టుకొమ్మలని, కార్యకర్తలే పార్టీ శ్రీ రామ రక్ష అని , యువత బీఆర్ఎస్ వైపే ఉందని, యువత పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం చాలా సంతోషకరమైన విషయమని, మంచిగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని తెలిపారు. అన్ని విధాలుగా అండగా ఉంటామని, కంటికి రెప్పలా చూసుకుంటానని ప్రభుత్వ విప్ గాంధీ తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలకు ప్రతి ఒక్కరు ఆకర్షితులై బీఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఆదరిస్తూ ఆశీర్వదిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలను చూసి ఇతర పార్టీలకు చెందిన సీనియర్ నాయకులు సైతం తమ వెంట రావడం పార్టీకి శుభసూచకం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్,సురేష్, వెంకట్ ,శ్రీనివాస్,ఆకాష్,నవీన్, తరుణ్,వినయ్,రమ,శ్రీ శైలం, శ్రీ లక్ష్మి,రాజు,తదితరులు పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు.



# జంగయ్య యాదవ్ గెలుపే లక్ష్యం

- తొంట యాదయ్య
- గడపగడపకు ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్ శ్రేణులు



**మేడ్చల్, విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ నాలుగో వార్డులో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తొంట యాదయ్య ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర జంగయ్య యాదవ్ కు మద్దతుగా ఇంటి ఇంటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యాదయ్య మాట్లాడుతూ జంగయ్య యాదవ్ గెలుపే లక్ష్యంగా ప్రజల్లోకి వెళ్తున్నామని అన్నారు. ప్రజల నుండి జంగయ్య యాదవ్ కు విశేష స్పందన లభిస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడితే పేదవారు సైతం ధనికులుగా మారుతారని, అవినీతి ప్రభుత్వం పోయి పేద ప్రజల కడుపు నింపే ప్రభుత్వం వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ చాపరాజు, రమేష్, మైపాల్ రెడ్డి, ప్రభాకర్, చిన్న, ప్రవీణ్, రాజు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



# శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

**సాయిబాబా గౌడ్**

**మేడ్చల్,విశాలభారతి:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటి పథకాల ద్వారా వచ్చే లాభాలను ప్రజలకు వివరిస్తామని డబిల్ పూర్ గ్రామ మాజీ వార్డు సభ్యుడు సాయిబాబాగౌడ్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీలు, బస్తీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ నాయకులను కార్యకర్తలను సంక్షేమ పథకాలు కావాలంటే బీఆర్ఎస్ కండువా కప్పుకొని బిఆర్ఎస్ పార్టీ తరఫున ప్రచారం చేయాలని ప్రలోభపెడుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా సాయి బాబా గౌడ్ మాట్లాడుతూ అందరూ సమిష్టిగా కాంగ్రెస్ పార్టీ గెలిపే లక్ష్యంగా పని చేయాలన్నారు. రానున్న ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటు వేసి మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తోటకూర వజ్రేష్ యాదవ్ ను భారీ మేజార్టీతో గెలిపించాలని సాయిబాబా గౌడ్ కోరారు.



# మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయం

**కౌన్సిలర్ తుడుం గణేష్**

**మేడ్చల్ విశాలభారతి:** మేడ్చల్ నియోజకవర్గం నుండి కార్మికశాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలుపొందడం ఖాయమని కౌన్సిలర్ తుడుం గణేష్ తెలిపారు. శుక్రవారం మేడ్చల్ మున్సిపాలిటీ 4వ వార్డులో కౌన్సిలర్ తుడుం గణేష్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సంధర్బంగా కౌన్సిలర్ తుడుం గణేష్ మాట్లాడుతూ కెసిఆర్ ప్రవేశ పెట్టిన పథకాలతో తెలంగాణ ప్రజలంతా సందర్భంగా స్పందిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు. మరోసారి తెలంగాణలో బిఆర్ఎస్ ప్రభుత్వం రానుందని మేడ్చల్ నియోజకవర్గం నుండి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో గెలువబోతున్నారని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేష్, వైస్ ప్రెసిడెంట్ నరేష్, మధుసూదన్ రెడ్డి, పవన్, సాయి గౌడ్, శ్యామ్ కుమార్, మధు గౌడ్, అరవింద్, సాయి, సూరిబాబు, శివాజీ, ప్రశాంత్, వినయ్, అశోక్, సురేష్, కాశి, మారుతి, శ్రీకాంత్, రాజు, చింటూ కాళీ, మహిళలు పాల్గొన్నారు..



# బిఆర్ఎస్ లో చేరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మేడ్చల్ విశాల భారతి:** సిఎం కేసిఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను చూసి బిఆర్ఎస్ పార్టీలోకి ఇతర పార్టీ ల నుండి వలసలు భారీగా పెరిగుతున్నాయని కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మేడ్చల్ మున్సిపాలిటీ గిర్మాపూర్ కు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ నాయకులు యూత్ అధ్యక్షులు అబిలాష్ గౌడ్, శ్రీకర్, ప్రవీణ్, నవీన్, మహేష్ మరియు దాదాపు 50మంది యువకులకు మంత్రి మల్లారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మేడ్చల్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన మంత్రి మల్లారెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ చేసిన అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీలకు వలసలు బాగా పెరుగుతున్నాయని తెలిపారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి అదాయని, అభివృద్ధిని చూసి ప్రజలు ఓటు వేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని మూడోసారి కెసిఆర్ సీఎం కావడం పక్కా అని జోష్యం చెప్పారు. పార్టీలో చేరిన యువకులు నాయకులు రాబోయే ఎన్నికల్లో కష్టపడి పార్టీ అభ్యర్థులను గెలిపించేందుకు కృషి చేయాలన్నారు. మేడ్చల్ నియోజకవర్గం లో నేను చేసిన అభివృద్ధి ఏ ఎమ్మెల్యే చేయలేదని ధీమా వ్యక్తంచేశారు.



# బిఆర్ఎస్ పార్టీలో చేరిన బిజెపి నాయకులు

- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్,విశాలభారతి:** మేడ్చల్ మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డుకు చెందిన బిజెపి నాయకులు కొడే వెంకటేష్, రాజు కౌన్సిలర్ కొడే మహేష్ కురుమ ఆధ్వర్యంలో మేడ్చల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సమక్షంలో కొడే వెంకటేష్, రాజులకు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మున్సిపాలిటీ 23వ వార్డు బీ ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీశైలం, మేడ్చల్ మున్సిపాలిటీ ప్రచార కార్యదర్శి పెంజర్ల భాస్కర్ యాదవ్, మేడ్చల్ పట్టణ మాజీ వార్డు మెంబర్ కొడే నాగేందర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రచారంలో జోరు పెంచిన బిఆర్ఎస్



**మేడ్చల్ ,విశాలభారతి:** తెలంగాణా రాష్ట్ర సార్వత్రిక ఎన్నికలలో, ఎన్నికల సమయం దగ్గర పడటంతో అభ్యర్థులు ప్రచారం జోరు పెంచారు. మేడ్చల్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ప్రచారంలో భాగంగా మేడ్చల్ పట్టణంలోని పెద్ద మసీద్, మరియు జాతీయ రహదారి ప్రక్కన ఆనుకొని ఉన్న జిందా షామిదా మసీదుల లో శుక్రవారం ప్రార్ధనల అనంతరం మత పెద్దలను కలిసారు. ప్రచారంలో మల్లారెడ్డి స్టైలై వేరు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత మసీదు ల రూపు రేఖలు మారాయని ప్రతి ఈద్గాలకు, ఖభరస్థానలకు ప్రహరీ గోడలు కట్టించాని ఇక్కడ ఉన్న వక్ఫ్ బోర్డు స్థలం సోంత ఖర్చులతో ఫంక్షన్ హాల్ కట్టిస్తానని హామి ఇచ్చి, గత ప్రభుత్వాలు ముస్లింలను, మసీదులను పట్టించుకోలేదని ఎద్దేవా చేశారు. అన్ని మసీదులను అభివృద్ధి చేసిన ఘనత మన సిఎం కెసిఆర్ దే నని ఈ సారి కూడ బీఆర్ఎస్ విజయం అని ధీమా వ్యక్తం చేస్తున్నాం అన్నారు. మరొక్కసారి కారు గుర్తు ఓటు వేసి బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని అధికారం తేవాలని ముస్లిం సోదరుకు విజ్ఞప్తి చేసిన మల్లారెడ్డి..

# నిరుద్యోగులతో మాట్లాడే దమ్ము బిఆర్ఎస్ నేతలకు దమ్ము ఉందా..

**మేడ్చల్ మండల మహిళా మోర్చ అధ్యక్షురాలు కృష్ణప్రియ మల్లారెడ్డి**



**మేడ్చల్ ,విశాలభారతి:** తన మడవడికి ఉద్యోగం ఉంటే కనీసం 30 వేలు లేదా 20,000 జీతం అయినా వస్తుంది అప్పుడు ఆ ఇంట్లో ఉన్న ముసలవ్వకు మీరు పెన్షన్ ఇవ్వాల్సిన అవసరమే లేదు నెలకు 20 నుండి 30,000 ఒక్కో యువత నుండి మింగుతూ అందులో నుండి ఒక రెండు వేలు ఆ ఇంట్లోనే వృద్ధులకు ఇస్తున్నారు. అంతేకాకుండా ఇన్ని రోజులు గ్యాస్ సిలిండర్ పై వ్యాట్ ను తగ్గించమంటే మేము తగ్గించము అని అందరి సమక్షంలోనూ చెప్పారు సీఎం కేసీఆర్ అది మా చేతిలో లేదు అది కేంద్ర ప్రభుత్వం చేతిలోనే ఉంది అని చెప్పావు కదా మరి ఇప్పుడు ఎలా 400కు మాత్రమే సిలిండర్ ఇస్తాము గెలిస్తే అని ఎలా ప్రచారం చేస్తున్నారు అన్నారు. కావాలనే ఇది తెలంగాణ ప్రజల ఉసురు పోసుకున్నట్టు కాదా... ప్రజల మీకు ఏ ద్రోహం చేశారని వాళ్ళతో జీవితాల్లో ఆడుకుంటున్నారు. ఇప్పటికైనా మీ అబద్ధాలు బూటక హామీలు ఆపేయండి మీరే కాదు పింఛన్లు ఏ ప్రభుత్వం వచ్చినా ఖచ్చితంగా ఇస్తుంది ఎందుకంటే ఎవరైనా సరే వాళ్ళ జెబులో నుండి ఇవ్వరు ఈ సంగతులన్నీ ప్రజలు కూడా గమనిస్తే చాలా బాగుంటుందని మేడ్చల్ మండల మహిళా మోర్చా అధ్యక్షులు బచ్చు కృష్ణ ప్రియా మల్లారెడ్డి అన్నారు..



# కూకట్పల్లి నియోజకవర్గంలో కారు స్పీడ్

**ప్రతిపక్షాలు బెంబేలు**



**కూకట్ పల్లి ,విశాలభారతి:** రాష్ట్రములో ఎన్నికలు పట్టుమని నెల రోజుల కూడా ఎలక్షన్లు లేవు.. ఇప్పటికీ ప్రతిపక్షాల అభ్యర్థులు ఎవరో.. ఆయా అభ్యర్థుల పరిస్థితి ఏంటో తెలియదని కూకట్పల్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. కూకట్పల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు , కార్పొరేటర్ ముద్దం నరసింహయాదవ్ తో కలిసి ఓల్డ్ బోయినపల్లిలోని వివిధ కాలనీల అసోసియేషన్ సభ్యులతో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అనంతరం కాలనీలలో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆధ్వర్యంలో బోయిన్పల్లిలోని అనేక అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలు జరిగాయని అలాగే వారి వారి కాలనీలకు జరిగిన అభివృద్ధి పనులు పై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సమతానగర్ ,శంకర్ ఎంక్లేవ్ ఒకప్పుడు డ్రైనేజ్ ,రోడ్లు సమస్యలతో అనేక ఇబ్బందులు పడే వారమని కానీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు వాటికి శాశ్వత పరిష్కారం చూపారని గుర్తు చేశారు ఇదే సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కానీ బాలానగర్ ఫ్లైఓవర్ మరియు డ్రైనేజ్ సమస్యలను పరిష్కరించారని అందుకునే ఈసారి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావునీ అఖండ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.ప్రచారంలో మహిళలు బతుకమ్మలతో సాదర స్వాగతం పలికారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ బోయిన్పల్లి డివిజన్లో రోడ్లు డ్రైనేజీలు మంచినీటి సమస్యలు లేకుండా పరిష్కరించామని అంతేకాకుండా బోయిన్ చెరువు ద్వారా పక్కనే ఉన్న కాలనీలకు దోమలతో ఇబ్బందులు పడుతుంటే మంత్రి కేటీఆర్ సహకారంతో కోట్ల రూపాయలతో బోన్ చెరువుని అభివృద్ధి చేసి దోమల సమస్యలు రాకుండా నిర్మూలన చేశామని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాధవరం కృష్ణారావు అన్నారు. జరిగిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో హైదరాబాద్ మహానగరం రూపురేఖలు మారాయని 70 ఏళ్లుగా పరిష్కారం కానీ పనులు పదేళ్ల కాలంలో చేసుకున్నామని వేరే పార్టీలకు మనం అధికారం అప్పగిస్తే కులాలు, మతాలు అంటూ కుమ్ములాటలతో సరిపోతదే కానీ అభివృద్ధి గురించి పట్టించుకునే నాధుడు ఉండడని అందుకుని ముఖ్యమంత్రి కేసీఆర్ నుఅ ఖండ మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.






# అమీన్ పూర్ లో గ్యార్వీ షరీఫ్ ఉత్సవం

**పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరువిశాలభారతి :**అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు కట్టపై గల దర్గాలో శుక్రవారం గ్యార్వీ షరీఫ్ నిర్వహించారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. అనంతరం చాదర్ సమర్పించారు. కార్యక్రమంలో అమీన్ పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, బిఆర్ఎస్ అధ్యక్షుడు చౌటకూరి బల్ రెడ్డి, స్థానిక కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్ రెడ్డి, జగదీష్, కొల్లూరి చంద్రకళ గోపాల్, బిజిలి రాజు, మహాదేవరెడ్డి, మంజుల ప్రమోద్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు యునుస్, సీనియర్ నాయకులు శేఖర్, చౌటకూరి మైపాల్ రెడ్డి, కొల్లూరి యాదగిరి, లింగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తానా ప్రపంచ శాంతి సద్భావన యాత్ర కరపత్రం ఆవిష్కరణ



**సికింద్రాబాద్,విశాలభారతి:** కవి, శతకకారుడు చిగురుమళ్ళ శ్రీనివాస్ తానా వారి సహకారంతో రెండేళ్ల పాటు 'శాంతి సద్భావన యాత్ర'నిర్వహించబోతున్న విషయం తెల్సిందే ఈ సందర్భంగా తెలుగుశాఖ మాజీ హెడ్ ,సీనియర్ ప్రొఫెసర్ డా. సూర్యాధనంజయ్ , తెలుగు విభాగం హెడ్ ప్రొ. కాశీంల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట కరపత్రం విడుదల చేశారు.నవంబర్ తొమ్మిది నుంచి జరగనున్న ఈ యాత్ర ప్రపంచంలోని నూరు దేశాలలో కొనసాగనుంది. వందకు పైగా తెలుగు సంఘాలు ఈ మహా అక్షర యజ్ఞానికి సహకారాన్ని అందిస్తుండడం విశేషం. తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగవరపు, జయశేఖర్ తాళ్ళూరి నిర్వహణలో చిగురుమళ్ళ శ్రీనివాస్ కొనసాగించనున్నట్లు ఆచార్య సూర్యాధనంజయ్ తెలిపారు.ఆఫ్రికా ఖండం లోని బోట్స్ వాన దేశంలో ప్రారంభమయ్యే ఈ యాత్ర "వందే విశ్వమాతరమ్" పేరుతో నిర్వహించడం ప్రపంచ సాహిత్య చరిత్రలో అపూర్వమైన ఘట్టమని వారు పేర్కొన్నారు.తెలుగు సాహిత్య పరిమళాలు వెదజల్లుతూ విశ్వశాంతి, విశ్వమానవ సౌభ్రాతృత్వం, పర్యావరణ పరిరక్షణకు 2023 నుండి 2025 వరకు కొనసాగనున్న ఈ బృహత్ కార్యక్రమం విజయవంతం కావాలని తెలుగుశాఖ ఆచార్యులు మనస్పూర్తిగా కోరుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. చిగురుమళ్ళ శ్రీనివాస్ కి, తానాకి, ప్రపంచ తెలుగు సంఘాలకి అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ పార్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకర శర్మ, డా. ఏలె విజయలక్ష్మి, డా.ఎస్. రఘులతో పాటు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, సాహితీ బంధువులు పాల్గొన్నారు.



# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**నార్నే శ్రీనివాస్ రావు**

**శేరిలింగంపల్లి విశాల భారతి :** శేరిలింగంపల్లి ముఖ్య నాయకులు,కార్యకర్తల, ఆత్మీయ సమ్మేళనం శనివారం మియాపూర్ లోని నరేన్ గార్డెన్ లో నిర్వహిస్తున్న సందర్భంగా నియోజకవర్గంలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సమావేశం లో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమానికి డివిజన్ పరిధిలోని నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

# 'సంక్షేమ పథకాలే శ్రీరామరక్ష'




**తుర్కయంజాల్, విశాలభారతి:** ప్రభుత్వ సంక్షేమ పథకాలే బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని, ఇబ్రహీంపట్నంలో మంచిరెడ్డి కిషన్‌రెడ్డి విజయం ఖాయమని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 11వ వార్డులో నిర్వహించిన ఇంటింటి ప్రచారంలో సత్తయ్య, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరు గురించి వివరించారు. కేసీఆర్ సర్కార్ అమలు చేసిన రైతుబంధు, రైతుబీమా, పెన్షన్లు, కేసీఆర్‌కిట్ వంటి పథకాలను ప్రజల మన్ననలు పొందాయన్నారు. అలాగే కేసీఆర్, కేటీఆర్ సహకారంతో ఇబ్రహీంపట్నం నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. యాచారం మండలంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన ఫార్మాసిటీని నెలకొల్పుతున్నట్లు చెప్పారు. కలెక్టరేట్, ఆర్డీవో ఆఫీసు లాంటి ఆఫీసులు ఇబ్రహీంపట్నానికి రావడం గర్వకారణమన్నారు. కాంగ్రెస్ నేతలు ఇస్తున్న మోసపూరిత హామీలను నమ్మొద్దని సూచించారు. మరోసారి కిషన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పుల్లగుర్రం విజయానంద్‌రెడ్డి, గుండా ధన్‌రాజ్, మాజీ సర్పంచ్ చెవుల దశరథ, చెవుల నరేందర్, వస్పరి బాబయ్య, ఆర్ల కృష్ణ, కొమ్మని దయానంద్, దాసుగౌడ్, మేతరి అశోక్, చెక్క బాలనర్సింహ, చెక్క సుధాకర్, బర్మల శ్రీశైలం, రఘు, యూత్ అధ్యక్షులు కొత్తకుర్మ కార్తీక్, నల్లవెల్లి నిరంజన్‌రెడ్డి, మేతరి శంకర్, నల్లవెల్లి కార్తీక్, రవి తదితరులు పాల్గొన్నారు.





# మేలుకోరే ప్రభుత్వాన్ని వదులుకోకండి

- **కాంగ్రెస్ పార్టీతో జర పైలం.**
- **కాంగ్రెస్ వస్తే మళ్ళీ 60ఏళ్ళు వెనక్కి.**
- **గుబాలించేంది గులాబీయే.**
- **ఎన్నికల ప్రచారంలో బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్.**

**షాద్ నగర్,విశాలభారతి:** ప్రజా సంక్షేమం కోరుకునే ప్రభుత్వం తెలంగాణలో ఉందని, అలాంటి ప్రజల మేలు కోరే ప్రభుత్వంను వదులుకోవద్దని,కాంగ్రెస్ వస్తే అభివృద్ధి మళ్ళీ 60ఏళ్ళు వెనక్కిపోతుందని వారి మాటలు నమ్మి మోసపోవద్దని బిఆర్ఎస్ అభ్యర్థి అంజయ్యయాదవ్ అన్నారు. శుక్రవారం షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలపరిధిలోని సంగెం, పుట్టోనిగూడెం,కంకరాళ్ల తండా,వేములనర్వ, చింతకొండపల్లి,సుందరాపురం,కాకునూర్ గ్రామాలలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పల్లేనా పల్లెర్లు మొలిచిన స్థాయి నుంచి అభివృద్ధికి సూచికగా తెలంగాణ పల్లెలను చూపించే స్థాయికి తెలంగాణ ఎదిగిందని ఇది గొప్ప విషయం అని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కష్టాలు తెలిసినవాడు కనుకనే వారికి అవసరమైన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అండగా ఉంటున్నాడని అన్నారు.బిఆర్ఎస్ హయాంలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి సంక్షేమ పథకాల ఫలాలు అందించిన బిఆర్ఎస్ ప్రభుత్వంకు అండగా కారు గుర్తుకు ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు గ్యారంటీల హామీలను నమ్మి ప్రజలు మోసపోవద్దని,ఆలోచించి అభివృద్ధి చేసిన పార్టీకి ఓటు వేయండని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బీశ్వ కిష్టయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వంకాయల నారాయణరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్ లు రేణుక జంగయ్య, జగన్ నాయక్,పార్వతమ్మజంగయ్య, రాములు నాయక్, గంద్ర లక్ష్మమ్మ,వెంకట్ రెడ్డి,నవీన్ కుమార్,కృష్ణయ్య,ఆంజనేయులు, నాయకులు లక్ష్మి నారాయణ గౌడ్, నారాయణరెడ్డి, జగదీశ్వర్ గౌడ్,గోపాల్ రెడ్డి,అనురాధ పర్వత్ రెడ్డి, నరసింహ, జనార్దన్ రెడ్డి, అశోక్,యారం శేఖర్ రెడ్డి, రమేష్ గౌడ్, సీమల శ్రీనివాస్ ,టేకుల కోటేశ్వర్,ప్రభాకర్ రెడ్డి వివిధ గ్రామాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పకడ్బందీ ప్రచార వ్యూహంతో దూసుకుపోతున్న వీర్లపల్లి శంకర్

- **కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న జనాదరణ**
- **సొంతగూటికి చేరుతున్న నాయకులు**
- **పార్టీలో పెరుగుతున్న వలసల జోరు**

**కొందుర్గు,విశాలభారతి:**ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజక వర్గంలోని కొందుర్గు,జిలేడ్ చౌదర్ గూడ మండలాల్లో ప్రత్యేక దృష్టి తో పకడ్బందీ ప్రచారవ్యూహంతో షాద్ నగర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ తన పార్టీ అనుచరులతో దూసుకుపోతున్నాడు. కొందుర్గు మండల కేంద్రములో శుక్రవారం జరిగిన దర్గాలో(గంధం) కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ... షాద్ నగర్ గడ్డ పై కాంగ్రెస్ జెండా ఎగరాలని అందుకు అనుగుణంగా పెరుగుతున్న జనాదరణ సాక్షమని బిఆర్ఎస్ పార్టీ గత పది సంవత్సరాల పాలనలో విసుగుచెందారని అందుకే కాంగ్రెస్ పార్టీలోకి వలసలు పెరుగుతున్నయని ఇంకా పెరుగుతాయని అన్నారు.ఈ సందర్భంగా కొందుర్గు 4వ వార్డ్ మెంబర్ తీగలపల్లి గోపాల్ ను కాంగ్రెస్ పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.అదే విధంగా సీనియర్ నాయకులు ఫయ్యూమ్ ఆధ్వర్యంలో మైనార్టీ నాయకులను కాంగ్రెస్ కండువా వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సీనియర్ నాయకులు గోవర్దన్ రాములు గౌడ్, బోరిగ నరేందర్ కావలి యాదయ్య, జిబి క్రిష్ణ, జిలెల్లప్రవీణ్, షబ్బీర్, కావలి దశరథం, కృష్ణయ్య, రామస్వామి, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ జెండా నిరుపేదలకు అండ ..



**మేడిపల్లి, విశాలభారతి:** బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మలారెడ్డి భారీ మెజార్టీతో గెలువడం ఖాయమని పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ జక్క వెంకట్ రెడ్డి అన్నారు. నగర బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల అద్వర్యంలో మొదటి డివిజన్ లో జరిగిన మహిళా సమ్మేళనంలో మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటి మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, చామకూర ప్రీతి రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకి వివరించారు.

**ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడు**

మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ. ముఖ్యమంత్రి కేసీఆర్ కారణజన్ముడని, ఆయన నాయకత్వంలో పని చేయడం మనందరి అదృష్టమని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ జెండా పేదలకు అండగా ఉంటుందని, కేసీఆర్‌ను తెలంగాణ ప్రజలు గుండెల్లో పెట్టుకోవాలని పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న పథకాలతో రాష్ట్ర ప్రజలంతా సంతోషంగా ఉన్నారని చెప్పారు. రైతు బంధు, రైతు బీమా, ఉచిత కరెంట్ తో వ్యవసాయాన్ని పండుగలా మార్చిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలతో ఆడబిడ్డల పెండ్లిళ్లకు ప్రభుత్వం అండగా ఉంటున్నదని తెలిపారు. గిరిజనులు, ఆదివాసీలకు త్వరలో పోడు భూముల పట్టాలను అందజేస్తామని వివరించారు. అన్ని కులాలకు ఆత్మ గౌరవ భవనాలను నిర్మిస్తున్నామని.. రజకులు, నాయీబ్రాహ్మణుల షాపులకు ఉచితంగా విద్యుత్ అందజేస్తున్నామని తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వ పథకాలను అమలు చేస్తున్నారని, అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.

**చామకూర ప్రీతి రెడ్డి మాట్లాడుతూ.**

కాంగ్రెస్ నాయకులు కొంత మంది బీఆర్ఎస్ నాయకులను ప్రలోభాలకు గురి చేస్తున్నారని, అయినా కార్యకర్తలు, ప్రజలు తమ వెంటనే ఉన్నారని, వారు



ఎన్నికుట్రలు చేసినా బీఆర్ఎస్ విజయాన్ని అడ్డుకోలేరని చామకూర మల్లారెడ్డి భారీ మేజారిటితో గెలుస్తారన్నారు. ఈ కార్యకమంలో కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు పప్పుల అంజిరెడ్డి,ఏనుగు మనోరంజన్ రెడ్డి, జావేద్ ఖాన్, మొదటి వార్డు కార్యదర్శి, వాణిశ్రీ , పారిజాత, లత,దివ్య,శిరీష,జయంతి, శారద, తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ ఎన్నికలకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

- **రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్**
- **ఆఫీసర్లకు అవగాహన కోసం ఆన్‌లైన్‌లో ట్రైనింగ్**

**విశాల భారతి, హైదరాబాద్ :** త్వరలో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని నామినేషన్ల కోసం నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన భద్రత ఏర్పాట్లను మరియు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించడానికి శుక్రవారం రాచకొండ సీపీ డీఎస్ చౌహాన్ రాచకొండ డీసీపీలు, అదనపు డీసీపీలు, ఏసిపిలు, ఎస్ హెచ్ఓ లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం, ఇతర సిబ్బందికి ఆన్లైన్ ద్వారా ట్రైనింగ్ఇచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఎన్నికల నిర్వహణ బందోబస్తు సమయంలో పాటించవలసిన రూల్స్‌మీద సిబ్బందికి గల పరిజ్ఞానాన్ని పరీక్షించడంతో పాటు నిబంధనల మీద అవగాహన కల్పించారు.

ఈ సమావేశంలో కమిషనర్ మాట్లాడుతూ... ఎన్నికల విధులకు సంబంధించిన నిర్దిష్టమైన సూచనలను తమ కింది స్థాయి సిబ్బందికి అందించాలని, క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తించే కిందిస్థాయి సిబ్బందికి కూడా ఎన్నికల నిబంధనల మీద పరిజ్ఞానాన్ని, అవగాహనను కల్పించడానికి సిబ్బందితో అంతర్గత శిక్షణ కార్యక్రమం కూడా ఏర్పాటు చేసుకోవాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కమిషనర్ పేర్కొన్నారు. రాచకొండ పరిధిలో అవసరమైన అన్ని చోట్ల చెక్ పోస్టులను ఏర్పాటు చేసి, అక్రమంగా తరలిస్తున్న డబ్బును పట్టుకోవడానికి పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని సూచించారు. సరైన వివరాలు లేకుండా తరలిస్తున్న పరిమితికి మించిన అక్రమ నగదును ఎక్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ గారి సమక్షంలో సీజ్ చేయాలని సూచించారు. ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వైలెన్స్ టీం లు విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ సీపీ తరుణ్ జోషి ఐపీఎస్, మల్కాజిగిరి డీసీపీ దరావత్ జానకి ఐపిఎస్, రాచకొండ అడ్మిన్ డీసీపీ ఇందిర, అడిషనల్ డీసీపీ అడ్మిన్ శ్రీనివాస రెడ్డి, ఎస్బి అడిషనల్ డీసీపీ రఫీక్, మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భారీగా లిక్కర్ బాటిల్స్ పట్టివేత

**హయత్ నగర్ ఎక్సైజ్ సీఐ టి. లక్ష్మణ్‌గౌడ్**

**హయత్ నగర్, విశాల భారతి:** మండల పరిధిలో శుక్రవారం ఎక్సైజ్ ఆఫీసర్లు అక్రమంగా తరలిస్తున్న 3 అట్టపెట్టెల్లో భారీగా లిక్కర్ బాటిల్స్ పట్టుకున్నారు. హయత్ నగర్ ఎక్సైజ్‌సీఐ టి. లక్ష్మణ్‌గౌడ్‌వివరాల ప్రకారం.. అసెంబ్లీ ఎన్నికల్ల నేపథ్యంలో తారామతి పేట, గౌరెల్లి మధ్యలో రోడ్డుపై ఎక్సైజ్ ఆఫీసర్లు తనిఖీలు నిర్వహిస్తుండగా.. ఓ వెహికిల్‌లో 3 అట్ట పెట్టల్లో లిక్కర్ బాటిల్స్ లభించాయని, స్వాధీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. లిక్కర్‌బాటిల్స్‌సుమారుగా..21,900 లీటర్లు ఉన్నట్లు టి.లక్ష్మణ్ గౌడ్ తెలిపారు. వీటి విలువ సుమారుగా రూ.26,280 ఉంటుందని చెప్పారు. ఎక్కడ లిక్కర్‌నిల్వలు కనిపించినా సమాచారాన్ని సంబంధిత ఎక్సైజ్ ఆఫీసర్లకు అందించాలని వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ దాడులలో ఎస్సై హనుమంత, సిబ్బంది పాల్గొన్నారు. వైన్సులు, బార్లపై కూడా క్రమంగా తనిఖీలు నిర్వహించి అమ్మకాలను పరిశీలిస్తున్నామని ఏమైనా తేడాలు ఉన్నా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి ఫిర్యాదులు చేయాలన్నా నేరుగా హయత్ నగర్ ఎక్సైజ్ స్టేషన్‌లో నమోదు చేయాలని, లేదా 1800 425 2523 టోల్ ఫ్రీ నెంబర్ మీ కంప్లైంట్లు చేయవచ్చని తెలిపారు.